

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com
/ntdailyonline

NAMASTE TELANGANA


- నాలుగు దేశాలను వణికిస్తున్న 'వైట్ లంగ్'
- ఏఐ సాయంతో వైన్ రుచి తెలుసుకోవచ్చు!
- సౌరగాలులను రికార్డు చేసిన ఆదిత్య ఎల్-1
- గగన్‌యాన్‌కు వ్యోమగాముల ఎంపిక పూర్తి
- ప్యూన్ ఉద్యోగానికి జార్ఖండ్ మంత్రి కొడుకు!

- లోపలి పేజీల్లో..


ఆదివారం SUNDAY 3.12.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 10+12/8+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 10+12/8+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 158 ‖ వెల (Price) రూ.8.00 | షష్ఠి

ఆదివారం, సూర్యోదయం: 6-31, సూర్యాస్తమయం: 5-40. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి రాత్రి 7-28 వరకు. నక్షత్రం: ఆశ్లేష రాత్రి 9-36 వరకు. వర్జ్యం: ఉదయం 9-09 నుంచి ఉదయం 10-57 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-15 నుంచి సాయంత్రం 5-39 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-10 నుంచి సాయంత్రం 4-54 వరకు. అమృతకాలం: రాత్రి 7-49 నుంచి రాత్రి 9-35 వరకు. జ్యేష్ఠ కార్తె పగలు 1-01 గంటలకు.

# తెలంగాణ తీర్పు నేడే

## 49 ప్రాంతాల్లో మొత్తం 119 లెక్కింపు కేంద్రాలు

## 1,798 టేబుళ్లు.. 2,417 రౌండ్లలో ఓట్ల లెక్కింపు



ఓట్ల లెక్కింపు కోసం హైదరాబాద్ దోమలగూడ ఏవీ కాలేజీలో ఏర్పాట్లు చేస్తున్న ఎన్నికల సిబ్బంది

- ఉదయం 8 గంటల నుంచే కౌంటింగ్ ప్రారంభం
- 8:30 గంటలలోపు పోస్టల్, సర్వీస్ ఓట్ల లెక్కింపు
- తొలి ఫలితం భద్రాచలం.. చివరగా శేరిలింగంపల్లి!
- మధ్యాహ్నం ఒంటి గంటకు తొలి ఫలితం వచ్చే చాన్స్
- జూబ్లీహిల్స్‌లో అత్యధికంగా 26 రౌండ్లలో లెక్కింపు

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ బ్యూరో, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తీర్పునకు వేళ అయ్యింది. రాష్ట్రంలో మొత్తం 119 నియోజకవర్గాలకుగానూ ఆదివారం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానున్నది. దీనికోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఓట్ల లెక్కింపునకు 49 ప్రాంతాల్లో 119 కేంద్రాలను ఏర్పాటు చేయగా, 1,798 టేబుళ్లలో 2,417 రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. అతితక్కువ ఓటర్లు, తక్కువ పోలింగ్ కేంద్రాలున్న భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటకు తొలి ఫలితం వెల్లడయ్యే అవకాశం ఉన్నది. అత్యధిక పోలింగ్ కేంద్రాలు, ఎక్కువ ఓటర్లున్న శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల ఫలితం ఆలస్యం అయ్యే చాన్స్ ఉన్నది. భద్రాచలంలో 13, అశ్వారావుపేటలో 14, చార్మినార్‌లో 15, ఆర్మూర్‌లో 16 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తవుతుంది. కౌంటింగ్ ప్రారంభమైన మొదటి అరగంటలో పోస్టల్, సర్వీస్ ఓట్లను లెక్కిస్తారు. అనంతరం ఈవీఎంల ఓట్ల కౌంటింగ్ చేపడతారు. ఒక్కో రౌండ్ లెక్కింపు పూర్తికాగానే, ఫలితాన్ని ధ్రువీకరణ కోసం పంపుతారు. అనంతరం ఆర్వో ఆధ్వర్యంలో రౌండ్లవారీగా మీడియాకు ఫలితాలు ప్రకటిస్తారు. ఈవీఎంలలో సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే సరిచేసేందుకు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద టెక్నికల్ సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. కౌంటింగ్ › 2వ పేజీలో



## ఓట్ల లెక్కింపుపై అప్రమత్తం

- ఏజెంట్లు, అభ్యర్థులు సమన్వయం చేసుకోవాలి
- ఎగ్జిట్ పోల్స్‌తో అయోమయానికి లోనుకావద్దు
- 2018 ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అన్నీ తప్పాయి
- హ్యాట్రిక్ ప్రభుత్వం ఏర్పాటుచేయబోతున్నాం
- ఉత్సవాలు చేసుకొనేందుకు సిద్ధంగా ఉండండి
- పార్టీ శ్రేణులకు మంత్రి కేటీఆర్ దిశానిర్దేశం

*"ఓట్ల లెక్కింపు సందర్భంగా ఆదివారం కౌంటింగ్ ఏజెంట్లు పూర్తి సమన్వయంతో వ్యవహరించాలి. ఎగ్జిట్ పోల్స్ విశ్లేషణలపై హైరానా పడాల్సిన పనిలేదు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి రాబోతున్నది.*

-మంత్రి కేటీఆర్

› 3



## గులాబీ గెలుపు పక్కా

- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం
- అఖండ మెజార్టీతో అధికారంలోకి వస్తాం
- సుస్థిర పాలన బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం
- ఎగ్జిట్‌పోల్స్ ఫాల్స్.. వాటిని నమ్మొద్దు
- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి వెల్లడి

› 3



## మూడోసారి అధికారం బీఆర్‌ఎస్‌దే

- 70కి పైగా సీట్లతో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్
- ఎగ్జిట్ పోల్స్‌తో కాంగ్రెస్ పైశాచిక ఆనందం
- శ్రేణులు విజయోత్సవాలకు సిద్ధం కావాలి
- బీఆర్‌ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్

› 3

## కాంగ్రెస్ మార్క్ క్యాంపులు

- ఎగ్జిట్‌పోల్స్ రిజల్ట్స్ అనుకూలం.. అయినా పార్టీ నేతల్లో అపనమ్మకం
- డీకే సారథ్యంలో కర్ణాటకకు.. ఇప్పటికే బస్సులు, విమానాలు బుక్!

*ఎన్నికల ఫలితాలపై నమ్మకం కొరవడిన కాంగ్రెస్‌లో అలజడి మొదలయ్యింది. దీంతో తమ ఎమ్మెల్యే అభ్యర్థులను కర్ణాటకకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. ఓవైపు ఎన్నికల్లో గెలుస్తామన్న నమ్మకంతో 4న క్యాబినెట్ భేటీ ఉంటుందని సీఎం కేసీఆర్ ప్రకటిస్తే.. క్యాంపు రాజకీయాలతో కాంగ్రెస్ పరిస్థితి గందరగోళంగా మారింది.*

› 3



తెలంగాణ వైపు నుంచి డ్యాం పైకి చేరుకున్న సీఆర్‌పీఎఫ్ బలగాలు

# నీటి విడుదల ఆపండి

### నాగార్జునసాగర్ డ్యామ్‌పై ఏపీ దౌర్జన్యం.. కుడికాలువకు నీటి విడుదల అడ్డుకోండి

- కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు తెలంగాణ లేఖ
- రంగంలోకి కేఆర్‌ఎంబీ, కేంద్ర అధికారుల బృందం
- డ్యామ్‌ను సందర్శించి నీటి విడుదల ఆపాలని ఆదేశం
- తొలుత ససేమిరా అన్న ఆంధ్రప్రదేశ్ అధికారులు
- ఎట్టకేలకు నాగార్జునసాగర్ 5వ గేటు మూసివేత
- డ్యామ్ వద్దకు చేరుకొన్న సీఆర్పీఎఫ్ బలగాలు
- ఏపీ వైపు నుంచి బలగాలను రానివ్వని అధికారులు
- తెలంగాణ రాష్ట్రం వైపు నుంచి సీఆర్పీఎఫ్ స్వాధీనం
- 6న తెలంగాణ, ఏపీ అధికారులతో కేంద్రం భేటీ

హైదరాబాద్, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ) /నందికొండ: నాగార్జున సాగర్ జలాశయం నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలించుకుపోవటాన్ని వెంటనే ఆపాలని తెలంగాణ ప్రభుత్వం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్‌ఎంబీ)ను డిమాండ్ చేసింది. ఈ మేరకు కేఆర్‌ఎంబీకి శనివారం లేఖ రాసింది. డ్యామ్‌పై యథాతథస్థితి కొనసాగించాలని కేంద్ర హోంశాఖ ఆదేశించినా ఏపీ పాటించడం లేదని ఆరోపించింది. పోలీసు, సీఆర్పీఎఫ్ బలగాలను డ్యామ్‌పై నుంచి ఉపసంహరించుకోలేదని తెలిపింది. ఇప్పటికీ కుడి కాలువ ద్వారా నీటిని మళ్లిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేసింది. వెంటనే జోక్యం చేసుకొని నీటి తరలింపును ఆపాలని, డ్యామ్‌పై యథాతథస్థితిని కొనసాగించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసింది. తెలంగాణ సర్కారు ఫిర్యాదుతో కేఆర్‌ఎంబీ బృందం నాగార్జునసాగర్ డ్యామ్‌ను శనివారం సాయంత్రం సందర్శించింది. ఎస్ఈ అశోక్‌కుమార్, ఈఈ రఘునాథ్ డ్యామ్‌పై నెలకొన్న పరిస్థితులను పరిశీలించారు. సాగర్ ఎడమ, › 3వ పేజీలో

## జలమండలికి పీఆర్‌ఎస్ఐ జాతీయ పురస్కారం

- ఇంటర్నేషనల్ పబ్లిక్ రిలేషన్స్ ఫెస్టివల్ 'కాఫీ టేబుల్ బుక్' విభాగంలో అవార్డు
- జలమండలి ఎండీ దానకిశోర్ హర్షం
- అవార్డు గెలుచుకోవడం ఇది నాలుగోసారి


› 6

## 7 నెలల్లో 1,33,174 కోట్లు

### తెలంగాణ రాష్ట్ర రాబడి ఆశాజనకం: కాగ్

- గత ఏడాదికంటే కంటే రూ.27,987 కోట్లు అధిక రాబడి
- ప్రధాన వాటా జీఎస్టీదే.. రూ.26,407 కోట్లు వసూలు
- కేంద్రం వివక్ష షరా మామూలే.. గ్రాంట్ ఇన్ ఎయిడ్ నామమాత్రమే
- బడ్జెట్ అంచనాలో 9 శాతమే.. తాజా నివేదికలో కాగ్ వెల్లడి

› 6




## జెఫ్రా పాంచ్ పటాకా

- ఐదు పతకాలు కైవసం
- జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో సత్తాచాటిన హైదరాబాద్ షూటర్ జెఫ్రా దీసవాలా

› 10

## తెలుగు రాష్ట్రాల్లో ఈడీ సోదాలు

- 311 కోట్ల మోసంపై ఆరు చోట్ల తనిఖీలు
- కిసాన్ క్రెడిట్ రుణాల మోసాలపై నజర్

› 7



## ఉద్యోగులు, టీచర్లు, పెన్షనర్లకు గుడ్‌న్యూస్

- డీఏ విడుదలకు ఈసీ అనుమతి
- 3.64 శాతానికి కరువుభత్యం
- 7 లక్షల మందికి ప్రయోజనం

› 6



## ఈసారి చలి తక్కువే!

శీతాకాలంలో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు

› 5



## గోల్డ్ రష్

- ఒక్కరోజే రూ.810 ఎగిసిన బంగారం ధర
- హైదరాబాద్‌లో తులం రూ.63,760
- వెయ్యి పుంజుకొని కిలో 83,500కు వెండి రేటు

› 8



## గాజాపై మళ్లీ బాంబుల మోత

ఇజ్రాయెల్ దాడుల్లో 178 మంది మృత్యువాత

› 5

